సిరిసిల్ల : వీధి వ్యాపారులను పొదుపు వైపు మళ్లించి వ్యాపార అభివృద్ధికి రుణాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. స్వశక్తి మహిళా సంఘాల తరహాలోనే ప్రభుత్వం కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్ (సీఐజీ)లను ఏర్పాటు చేయాలని మెప్మాకు ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే మెప్మా ద్వారా జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో సీఐజీ గ్రూపుల ఏర్పాటుకు వీధి వ్యాపారులను గుర్తిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 10 వేలకు పైగా వీధి వ్యాపారులు ఉన్నారు. తోపుడు బండ్లపై పండ్లు, మిర్చి, బజ్జీల వంటి విక్రయాలు, ప్రధాన కూడళ్లలో బట్టలు, ప్లాస్టిక్ వస్తువులు అమ్ముకోవడం, మరికొందరు పట్టణాల నుంచి గ్రామాలకు వస్తువులు తీసుకువెళ్లి అమ్ముకుంటూ ఉపాధి పొందుతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో గతంలో పీఎం స్వనిధి పథకంలో వీధి వ్యాపారులకు రుణాలు అందించారు. గత సంవత్సరం డిసెంబర్‌లో స్వనిధిలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా రుణాలు ఇవ్వడాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఇదేక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సీఐజీల ద్వారా వీధి వ్యాపారులకు రుణాలు అందించడానికి ఆదేశాలు ఇవ్వడంతో వ్యాపారులకు ఊరటగా మారనుంది. వీధి వ్యాపారుల్లో 5 మంది నుంచి 10 మంది వరకు కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందించాలని నిర్ణయించారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 02-7-2025




# వీధి వ్యాపారుల్లో రుణాల ఆశలు

## వేతనం లేదు.. బోనస్ లేదు.. ఉద్యోగం కూడా లేదు!

- ఖాళీ కంచం, గ్లాసుతో ఆర్జీ-3
  జీఎం కార్యాలయం ముట్టడించిన కార్మికులు
- పని ముగిసిందని' నోటీసు..
- హెచ్డి ఎంటర్ప్రైజెస్ తీరుపై కార్మికుల ఆగ్రహం
- బోనస్, వేతనాలు చెల్లించాలని ఆందోళన

3 లో..






## ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలి

4

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ప్రతి నెలా మంథని ఎం.సి.హెచ్ లో కనీసం 25 ప్రసవాలు జరగాలి
- మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

# కార్పొరేట్ కు కాదు చేతి వృత్తులకు చేయూతనివ్వాలి

**-మలబార్ గోల్డ్ కు ప్రభుత్వ మద్దతు సరికాదు**

**-స్వర్ణ కారుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్**

గోదావరిఖని , జులై 1(ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తులను పట్టించుకోకుండా ఒక కార్పొరేట్ సంస్థకు మద్దతు పలకడం ఎంత వరకు సమంజసమని స్వర్ణ కారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్,రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్ ప్రశ్నించారు.మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కుల వృత్తి జీవనోపాధిగా జీవనం సాగిస్తున్న స్వర్ణకారులకు అండగా నిలవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మలబార్ గోల్డ్ సంస్థకు పరిశ్రమ ఏర్పాటుచేయడానికితగినసహాయ,సహకారాలుఅందించడంతోపాటు రాయితీ కల్పించడం తో పాటు స్వయంగా ముఖ్యమంత్రి ప్రారంభించడం సరికాదన్నారు.ఇప్పటికే కార్పొరేట్ దెబ్బకు చేతివృత్తులు కుదేలయ్యాయని,అనేక మంది స్వర్ణకారులు ఉపాధి అవకాశాలు కోల్పోయి అప్పుల పాలఉంటున్నారని,కుటుంబ పోషణ కూడా భారమై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా కులవృత్తులను పట్టించుకోవడంలేదని,కనీసరుణాలుకూడాఅందించలేకపోతున్నాయని మాపోయారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి మలబార్‌గోల్డ్‌సంస్థప్రారంభించడాన్నివిరమించుకోవాలని,స్వర్ణకార వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక స్వర్ణకార కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి రుణాలు అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.విలేకరుల ఈ సమావేశంలో స్వర్ణకార సంఘం ప్రతినిధులు గడ్డం వెంకటేశ్వర్లు,కట్ట శ్రీధర్ చారి,గాలి పెల్లి రమేష్ పాల్గొన్నారు.




# 9న సింగరేణి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

**- యూనియన్ జేఏసీ కోట రవీందర్ రెడ్డి**

రామగిరి, జులై 1 (ప్రజాజ్యోతి) : జులై 9న జరగబోయే దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ, ఆర్జీ-3 ఏరియాలోని ఓసిపి-2 ప్రాజెక్టులో సింగరేణి యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జేఏసీ కన్వీనర్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి, సీఐటీయూ బ్రాంచ్ సెక్రటరీ కొమురయ్య, టీజీబీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్న డిమాండ్‌తో సమ్మె చేపడుతున్నాం," అని తెలిపారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 26,000 కనీస వేతనంగా ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. బొగ్గు తవ్వే పనుల్లో పర్మనెంట్ ఉద్యోగులను నియమించాలని, కొత్త బొగ్గుగనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని, కనీస పెన్షన్‌ను నెలకు రూ.9,000 గా అమలు చేయడంతో పాటు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. "ఈ డిమాండ్లన్నీ కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటమనీ. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను కాలరాస్తోందన్న విమర్శల నేపథ్యంలో ప్రతి కార్మికుడు జులై 9వ తేదీన జరిగే సమ్మెలో తప్పనిసరిగా పాల్గొనాలి," అని కోట రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీకి చెందిన యూనియన్ నాయకులు, సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వర్షాలు వచ్చాయ్-తవ్వకాలు తగ్గాయ్!

**- ఓ.బి తవ్వకాలలో వెనుకడుగు - ఓసిపి-2 గని పనితీరు ప్రశంసనీయం**

**- జూన్ నెల ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు**

రామగిరి, జులై 01 (ప్రజాజ్యోతి) : సింగరేణి రామగుండం-3 (ఆర్.జి-3) ఏరియాలో జూన్ నెలలో సాధించిన బొగ్గు ఉత్పత్తి గణాంకాలు మిశ్రమ ఫలితాలను చూపిస్తున్నాయి. మంగళవారం ఈ మేరకు ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు జూన్ నెల ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. 4.80 లక్షల టన్నుల లక్ష్యానికి మారుగా 4.09 లక్షల టన్నులు (85%) ఉత్పత్తి కాగా, ఓ.బి తవ్వకాలలో మాత్రం స్పష్టమైన వెనుకడుగు కనిపిస్తోంది. 31.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి మారుగా కేవలం 20.53 లక్షల క్యూబిక్ మీటర్ల తవ్వకాలే జరగడం (65%) భవిష్యత్తు ఉత్పత్తిపై ప్రభావం చూపే అంశంగా పరిశీలించబడుతోంది. వర్షాకాలం ప్రారంభమవ్వడం,



తవ్వకాలకు సాంకేతిక ఆటంకాలు ఎదురవ్వడం దీనికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. ఇక ఓసిపి-2 గని 93 శాతం ఉత్పత్తి లక్ష్యం 2.00 లక్షలు, సాధన 1.86 లక్షలు నమోదు చేయడం ఆకర్షణీయమైన విషయం. రవాణా పరంగా 5.41 లక్షల టన్నులు రవాణా జరగడం నిల్వలపై ఒత్తిడి లేకుండా ముందస్తు ప్రణాళికలను సూచిస్తోంది. జీఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ, ఉద్యోగుల కృషిని అభినందించడమే కాక, వర్షాకాలం నేపథ్యంలో భద్రతా ప్రమాణాలకు కట్టుబడి పని చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు.

## దీక్షిత న్యూరోహాస్పిటల్ ప్రారంభం



జగిత్యాల టౌన్, జులై 1, (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలో పాతబస్టాండ్ సమీపంలో దీక్షిత న్యూరో ఆసుపత్రిని ప్రజల సౌకర్యార్థం ప్రాంభించారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల్ లో డాక్టర్ ఆదోని సలీం ఎంబిబిఎస్ డి ఎన్ బి న్యూరో ఫిజీషియన్ చే దీక్షిత న్యూరో హాస్పిటల్ ను ప్రారంభించారు. వైద్యుల దినోత్సవం రోజు వైద్య సేవలు ప్రారంభించడం ఆనందంగా ఉంది అని దీక్షిత న్యూరో హాస్పిటల్ మేనేజ్మెంట్ బుధారపు జ్ఞానేశ్వర్ అన్నారు ఈ ఆసుపత్రి అన్ని వర్గాల వారికి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని తెలియచేశారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ వైద్యులు పాల్గొన్నారు ఆసుపత్రిలో డాక్టర్ ఆదోని సలీం పేషంట్ల అందరికీ 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## రెండు నెలలు చేపలు రొయ్యల వేట నిలిపివేత

**-జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్ బాబు**

జగిత్యాల టౌన్, జులై 1, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ నిబంధన ప్రకారం జులై ఆగస్టు రెండు నెలలు మత్స్యకారులు చేపలు రొయ్యలు వేట చేయకూడదని జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 186 పశుసంవర్ధక శాఖ మత్స్యశాఖ నవంబర్ 25,2995 ను అనుసరించి జులై ఆగస్టు మాసములో వర్షాలకు నదులలో నీటి ప్రవాహం అధికమై నదులలో ఉండే వివిధ రకాల చేపలు సహజంగా ప్రేరణ చెంది లక్షల కోట్ల సంఖ్యలో సంతానంను చేయుట వలన చేపల ఉత్పత్తి పెరిగి చేపల వేటపై ఆధారపడే మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుంది ఒకవేళ ఈ సమయంలో చేపల వేట చేస్తే తల్లి చేపలు చనిపోయే ప్రమాదం ఉంది అలా తల్లి చేపలు చనిపోవడం వలన భవిష్యత్తులో చేపల సంతతి తగ్గి పోయి మత్స్యకారులకు తీవ్రంగా నష్టం వాటిల్లడంతో పాటు ఉపాధికోల్పోయే అవకాశం ఉందికావున మత్స్యకారులు 2025 జూలై 1 నుండి 2025 ఆగస్టు 31 వరకు ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ గోదావరి నదిలో చేపలు రొయ్యల వేట చేయకూడదని ఆదేశాలు పాటించని మత్స్యకారులపై చట్టరిత్యా తగు చర్యలు తీసుకోబడతాయని జగిత్యాల జిల్లా మత్స్య శాఖ అధికారి తెలిపారు.

## ఆర్జీ-3 డిస్పెన్సరీలో ఘనంగా

**అంతర్జాతీయ డాక్టర్స్ డే**



రామగిరి, జులై 01 (ప్రజాజ్యోతి) : ఆర్జీ-3 ఏరియాలోని డిస్పెన్సరీలో మంగళవారం అంతర్జాతీయ డాక్టర్స్ డేను ఐఎన్టీయూసీ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆ యూనియన్ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ ఉడుత శంకర్ యాదవ్ నేతృత్వంలో నిర్వహించగా, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, సంఘటిత-అసంఘటిత కార్మికులకు వైద్యాన్ని అందిస్తున్న డిస్పెన్సరీ వైద్యుల సేవలను గుర్తు చేస్తూ, డిస్పెన్సరీ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డ్యూటీ డాక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వల్లూరి మల్లారెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, రవి, తిరుపతి, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# వేతనం లేదు.. బోనస్ లేదు.. ఉద్యోగం కూడా లేదు!

**- ఖాళీ కంచం, గ్లాసుతో ఆర్జీ-3 జీఎం కార్యాలయం ముట్టడించిన కార్మికులు**

**- పని ముగిసిందని' నోటీసు..**

**- హెచ్డి ఎంటర్ప్రైజెస్ తీరుపై కార్మికుల ఆగ్రహం - బోనస్, వేతనాలు చెల్లించాలని ఆందోళన**

**రామగిరి, జులై 01 (ప్రజాజ్యోతి) :** ఆర్.జి-3 ఏరియాలోని ఓసి-1 ప్రాజెక్టులో ఓబి వెలికితీత పనులు నిర్వహించిన హెచ్డి ఎంటర్ప్రైజెస్ ఒక్క నోటీసుతో 120 మంది కార్మికులను రోడ్డుపాలుచేసిందనీ , జూన్ 8న బోర్డుపై అతికించి జూన్ 15 నుంచి విధులకు రావద్దని చెప్పి, పనిచేసిన కార్మికులకు న్యాయంగా రావలసిన బోనస్ 45 రోజుల వెయిటింగ్ వేతనాలను అందించకుండా నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తుందని ఆరోపిస్తూ మంగళవారం కార్మికులు ఆర్జీ3 జీఎం కార్యాలయం ఎదుట కాళీ కంచం గ్లాసులతో నిరసన చేశారు. కంపెనీ ముగింపు తేదీకి రెండు నెలల ముందు నోటీసు బోర్డులో కార్మికులకు తెలియజేయాల్సి ఉన్నప్పటికీ, ఆ నియమ నిబంధనను గాలికొదిలి ఒప్పంద పత్రంలో నిర్దేశించిన ఓబి వేలికితిత కన్నా ఎక్కువగా ఓబీ వెలికితీసి, జూన్ 15 నుండి విధులకు హాజరు కావద్దని జూన్ 8న నోటీసు బోర్డు లో యజమాన్యపు ఎలాంటి సంతకాలు లేకుండా మ్యాన్ వే వద్ద నోటీస్ అంటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తద్వారా పనిచేసిన కార్మికులకు న్యాయంగా రావలసిన బోనస్, వెయిటింగ్ తీగలకు సంబంధించి 45 రోజుల వేతనాన్ని కార్మికులకు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. బోనస్




వేతనాలను వెంటనే చెల్లించాలని కార్యాలయం ఒక ద్వారం మీద ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వద్ద చేరుకున్న ఆర్జీ-3 పర్సనల్ డీజీఎం సుదర్శన్ మాట్లాడుతూ జూలై 3న హెచ్డి ఎంటర్ప్రైజెస్ యాజమాన్యంతో చర్చలు జరిపి, బోనస్, వేతనాలు చెల్లింపులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో తాత్కాలికంగా నిరసన విరమించిన కార్మికులు, శాంతియుతంగా అక్కడనుండి వెనుదిరిగారు.

## తెలంగాణ జనసమితి మండల అధ్యక్షునిగా పల్లెర్ల శ్రీనివాస్ నియామకం

**జమ్మికుంట, జూలై1( ప్రజాజ్యోతి ):** తెలంగాణ జనసమితి పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షునిగా పల్లెర్ల శ్రీనివాస్ ని నియమిస్తున్నట్టు తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ మోరే గణేష్ తెలిపారు.తెలంగాణ జన సమితి యువజన విభాగంలో చురుకుగా పాల్గొని పలు సమస్యల పట్ల అనేక పోరాటాల్లో పాల్గొన్నటువంటి పల్లెర్ల శ్రీనివాస్ కి ఈ అవకాశం కల్పించాల్సిందిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి ల సూచన మేరకు తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎంఎల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పల్లెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. భవిష్యత్తు లో ప్రజల సమస్యల పట్ల పార్టీ బలోపేతం పట్ల కృషి చేస్తానని అన్నారు.తనకు అవకాశం




కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు కి,మహిళా విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,జిల్లా కన్వీనర్ మోరే గణేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొనవద్దు

**-ఆర్జీవన్ లో మెరుగైన ఉత్పత్తి -చివరి దశలో అభివృద్ధి పనులు**

**-సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్**

**గోదావరిఖని , జులై 1(ప్రజా జ్యోతి):** ద జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొనవద్దని సింగరేణి ఆర్జీవన్ జీఎం డి లలిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం గోదావరిఖని జీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణికి సంబంధించిన డిమాండ్లు లేనందున కార్మికులు సమ్మెకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.మే నెలతో పోలిస్తే జూన్ లో బొగ్గు ఉత్పత్తి మెరుగైందన్నారు.ఆర్జీవన్ లో ఓసిపితో పాటు బొగ్గు గనులలో 3,77,100 టన్నుల లక్ష్యానికి గాను 3,56,262 టన్నుల బొగ్గు ఉత్పత్తితో 94 శాతం సాధించిందన్నారు.3వ కంటిన్యూస్ మైనర్ ఏర్పాటు పనుల వల్ల 11ఇంక్లైన్ లో కొంతవరకు బొగ్గు ఉత్పత్తి తగ్గిందని,త్వరలో అన్ని అనుమతులు తీసుకొని ఏర్పాటు చేయనున్నట్లు జీయం చెప్పారు.స్థానిక ప్రధాన చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభమైందని వేసవి దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడిని అధిగమించామని,ఈ ప్రాంతంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు చివరి దశలో ఉన్నాయని,సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మందుల కొరతను లేకుండా చేశామని,కిమ్స్ ఆస్పత్రి సహకారంతో 35 మంది




మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని,స్థానిక తిలక్ నగర్ స్కిల్ డెవలప్మెంట్ లో కొత్తగా 4కోర్సులను ప్రారంభిస్తున్నామని,ఆసక్తి గలవారు జవహర్ నగర్ లోని జీటీసీలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఉద్యోగాల కార్పొరేషన్ గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లలిత్ కుమార్ స్పష్టం చేశారు.విలేకరుల ఈ సమావేశంలో అధికారులు ఆంజనేయులు,ఆంజనేయ ప్రసాద్,రవీందర్ రెడ్డి,చిలుక శ్రీనివాస్,జితేందర్ సింగ్,వరప్రసాద్,వీరారెడ్డి,హనుమంత రావు,వేణు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన సీనియర్ నాయకులు

**ఏనుగు మనోహర్ రెడ్డి**

**కోనరావుపేట:జూలై. 1(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని పల్లిమక్త గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నందగిరి భూమేష్ గౌడ్ జిన్న శ్రీకాంత్ లకు ఇటీవలే కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో మోకాలికి చికిత్స చేయించుకోవడంతో వారిని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు అతని వెంట బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కచ్చకాయల మహేష్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జిన్న అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు వంగల శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు జాగిరి కిరణ్ గౌడ్ నాయకులు నందగిరి రఘుగౌడ్ జిన్నసాయి జిన్న బాబు నందగిరి సాయి వంశీ ఉన్నారు.



## జూలై 13 లోపు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై -01:** జాతీయఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అందించనున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు జూలై 13 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని సమస్త యాజమాన్యములలోని ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులకు 2025-26 విద్యా సంవత్సరమునకు గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందుటకు గాను జూలై 13 లోపు ఆన్ లైన్ 'http://nationalawardstoteachers.education.gov.in అనే వెబ్ సైట్ లో నమోదు చేసుకోని అట్టి (2) ప్రతిపాదనలను సంబంధిత ధృవపత్రాలతో జిల్లా విద్య శాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా పరిషత్ కార్యాలయాల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు

**.... జడ్పీ సీఈఓ కే.నరేందర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూలై -01:**



జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఫేషియల్ రికగ్నైషన్ హాజరు ( బయోమెట్రిక్ అటెండెన్స్ ) విధానం అమలు చేస్తున్నట్లు జడ్పీ సీఈఓ కే. నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యోగుల సమయపాలన, విధుల్లో పారదర్శకతకు ఫేసియల్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని అమలు చేయాలని పంచాయతీ రాజ్ %α% గ్రామీణ ఉపాధి కల్పన సంచాలకులు జి. సృజన జారీ చేసిన ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేసి ఆయా మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములకు పంపించామని అన్నారు. విధులకు హాజరు, ఇంటికి వెళ్ళే సమయాల్లో ఉద్యోగులు సిబ్బంది అంతా బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉంటుందని, దీంతో ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసే అవకాశము ఉంటుందని ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కోరుట్ల 19 వ వార్డు లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

## -టెంకాయ కొట్టి పనులను ప్రారంభించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల,జులై 01 ప్రజాజ్యోతి ప్రతినిధిః** కోరుట్ల పట్టణం లోని 19 వ వార్డు లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల తో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అందుకు సంబంధించిన వార్డు కు చెందిన లబ్దిదారులు మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్దిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా మంగళవారం లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణాలు చేపట్టాలని. కోరారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా అర్హులైన లబ్దిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్దిదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేపట్టిందన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎం ఏ నయీమ్,కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎం డి రిజ్వాన్,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే 2024 లో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు అందజేయాలి



**జగిత్యాల టౌన్, జూలై 1, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 2024 సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే విధుల్లో పాల్గొన్న జిల్లాలోని ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు అందజేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ ) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు లు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఆయా మండలాల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంబంధిత అధికారుల ద్వారా వెంటనే అందజేయాలని కోరగా అడ్మినిస్ట్రేటివ్ అధికారి హకీమ్ స్పందిస్తూ తగు చర్యలుతీసుకుంటామని తెలిపారు.

# ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ప్రతి నెలా మంథని ఎం.సి.హెచ్ లో కనీసం 25 ప్రసవాలు జరగాలి

## మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూలై-01:** ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలని , మంథని ప్రాంతంలో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత ఇంప్రూవ్ కావాల్సి ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు పై సంబంధిత వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పని తీరు చాలా ఇంప్రూవ్ చేసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో మొత్తం 14 వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ ప్రజల నుంచి వైద్యులు అందుబాటులో ఉండటం లేదు అనే ఫిర్యాదులు వస్తున్నాయని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం, సిసి కేమేరాల ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని ఆసుపత్రి నుంచి అధికంగా రిఫరల్ కేసులు రాకుండా చూడాలని, అత్యవసర క్రిటికల్ కేసులను మాత్రమే పెద్దపల్లి, గోదావరిఖని కు రిఫర్ చేయాలని అన్నారు. మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో నెలకు 25 ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ల వారిగా గర్భిణీ స్త్రీల ను ట్రాక్ చేస్తూ ప్రసవం కోసం మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. ప్రసవాల తర్వాత అవసరమైన పోస్ట్ ఆపరేటివ్ కేర్ సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. నవజాత శిశువుల సంరక్షణ కోసం అవసరమైన వార్మర్, ఇతర పరికరాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. సి.హెచ్.సి మంథని లో ఔట్ పేషెంట్ సేవలు పెరగాలని, వైద్యులు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, ఇతర సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ రోగులను సరిగ్గా రిసివ్ చేసుకుంటూ మెరుగైన వైద్యం అందిస్తే ప్రజల్లో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం పెరుగుతుందని అన్నారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది సెలవుల మంజూరు ప్రణాళిక ప్రకారం జారీ చేయాలని, జూలై నెలలో స్పష్టమైన మార్పు చూపించాలని అన్నారు .ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డి.సి.హెచ్.ఓ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పేరుతో మోసం చేసిన ప్రజా ప్రభుత్వం

## బిఆర్ఎస్వి సీనియర్ నాయకుడు వొల్లాల శ్రీకాంత్ గౌడ్



**వీణవంక జూలై:01(ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ఇదిగో పథకం అదిగో పథకం అని ప్రజలను మోసం చేస్తూ ప్రజా ప్రభుత్వం పబ్బం గడుపుతూ యువతకు నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ పేరుతో దరఖాస్తులు తీసుకొని మూడు నెలలు గడిచిన ఏ ఒక్కరికి కూడా ఒక్క రూపాయి ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల యువత జేబులు చిల్లుపరిచి ఇన్కమ్,క్యాస్ట్, రెసిడెన్సి సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు గురిచేసి దరఖాస్తులు పెట్టుకొని మూడు నెలలు గడిచిన ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా కాలం వెళ్లబుచ్చుతూ యువతరాన్ని నిరుద్యోగులను నిరాశపరిచే దిశగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని వెంటనే వారు ఇచ్చిన హామీల్లో భాగంగా రాజీవ్ వికాస్ పేరుతో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను ఎంపిక చేసి నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం

**చొప్పదండి, జూలై 1 (ప్రజా జ్యోతి):**




లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం చొప్పదండి పట్టణం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మంచి ఆరోగ్యం, వైద్య సేవలు అందించే పవిత్ర వృత్తి లో ఉన్న వైద్యులను గుర్తించి సన్మానించడం తమ అదృష్టమని అన్నారు. డాక్టర్ బి.సి. రాయ్ జయంతిని పురస్కరించుకుని 1962లో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జులై 1 వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా చొప్పదండి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన, విశిష్ట అతిథి గా రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, క్లబ్ అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ, సెక్రటరీ సిరిపురం రాజు, కోశాధికారి పిట్టల వెంకటేష్, జోన్ చైర్మన్ చింతల రవి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ లు కొల్లూరి ఆనందం, వల్లాల కృష్ణహరి , పెద్ది లక్ష్మీ కాంతం, తాటికొండ శ్రీనివాస్ ,తొడుపునూరి లక్ష్మయ్య ,వల్లాల జగన్, రీజియన్ సెక్రటరీ మహేశుని మల్లేశం, మాదూరి శ్రీనివాస్, తాటి పెల్లి శివ కుమార్,వైద్యులు పాల్గొన్నారు.

# కనిపించిన డాక్టర్లే దేవుళ్ళు

## హ్యూమన్ రైట్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి సాగర్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 1:**



కనిపించని దేవుళ్ళ కన్నా కనిపిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్లే దేవుళ్ళని కల్లేపల్లి సాగర్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల ను అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా శాలువలతో ఘనంగా మంగళవారం సత్కరించారు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తాండ్ర అనిల్ చిలుముల రాకేష్ గోపు సతీష్ రమేష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

- ఈనెల 4వ తేదీ హైదరాబాద్ విచ్చేయనున్న మల్లికార్జున ఖర్గే
- కోరుట్ల నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలు పార్టీ శ్రేణులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల జులై 01 ప్రజాజ్యోతి ప్రతినిధి:**నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గార్డెన్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ పార్లమెంటు విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ప్రభుత్వ సలహాదారు మాజీమంత్రి షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు వేడుమ బొజ్జ, మదన్మోహన్ రావు, లు విచ్చేయగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శాలువాలతో సన్మానించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన హైదరాబాద్లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విచ్చేస్తున్నారు కావున కోరుట్ల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు అలాగే నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ నుండి అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో విచ్చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క ఎమ్మెల్సీ బల్మూరి వెంకటి ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఎమ్మెల్యేలు వేడుమ బొజ్జ మదన్మోహన్ రావు లు విచ్చేయగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు సన్మానం

**ఎం.ఐ.ఎం కోరుట్ల పట్టణ శాఖ**



**కోరుట్ల,జూలై 01 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జి. రవీందర్ కి ఎం.ఐ.ఎం పార్టీ కోరుట్ల అధ్యక్షులు ఎండి రఫీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం లో సన్మానించరు. ఈ సందర్భంగా ఎండి.రఫీ మాట్లాడుతూ గతంలో పనిచేసినటువంటి మున్సిపల్ కమిషనర్ యొక్క హయాంలో కోరుట్ల మున్సిపల్ జాతీయ స్థాయిలో మంచి పేరు తెచ్చుకున్నది రాబోయే కాలంలో కూడా ఇలాగే కోరుట్ల మున్సిపల్ కి పట్టణ పరిశుభ్రత,ప్రజారోగ్యం,మంచి నీటి సరఫరా,పట్టణ ప్రణాళిక, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ కోరుట్ల పట్టణానికి మరిన్ని జాతీయస్థాయి అవార్డులు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని మజిలీస్ పార్టీ పట్టణ అభివృద్ధికి ఎప్పుడూ తోడుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నూతనంగా బాధ్యతలు స్వీకరించినందుకు శాలువాతో సత్కరించరు. ఈ కార్యక్రమంలో ఎండి రఫీ పట్టణ అధ్యక్షులు,అబ్దుల్ వాజిద్ కార్యదర్శి,అబ్దుల్ రహీం సహాయ కార్యదర్శి, ఎండి నిజాం,మహమ్మద్ చాంద్ పాషా,సమీర్,ఎండి ఫయాజ్,అబ్దుల్ హఫీజ్,ఎండి సల్మాన్,ఎండి మోయిన్,ఎండి షషకిల్,హాజీ,అర్మాన్,తల్హా ఆసిమ్,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ త్రాగు నీటి ఇంట్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వర్షాకాలం త్రాగునీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలి**

**పాత త్రాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ అవకాశాల పై నివేదిక**

**మిషన్ భగీరథ ఇంట్రా త్రాగునీటి సరఫరా పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూలై-01:-** జిల్లాలో చేపట్టిన పెండింగ్ త్రాగు నీటి ఇంట్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మిషన్ భగీరథ ఇంట్రా త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. అంతర్గం, పాలకుర్తి, మంథని, కమాన్ పూర్, ముత్తారం, రామగిరి మండలాల్లోని గ్రామాల్లో పెండింగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనులకు సంబంధించి చేపట్టిన పనుల పురోగతి వివరాలను కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో పెండింగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనుల పూర్తి కు దృష్టి సారించాలని అన్నారు. ఫిబ్రవరి నెలలో మంజూరు చేసిన ఇంట్రా పనులు ఇంకా పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజులలో ఇండ్లకు పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు చేరేలా చూడాలని అన్నారు.కాంట్రాక్టర్ లో వెంటపడి పనులు త్వరగా అయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు పనుల పురోగతి పై ఇంజనీరింగ్ అధికారులు రివ్యూ చేపట్టాలని అన్నారు. మంథని ప్రాంతంలో త్రాగునీటి సరఫరా లో ఉన్న ఇబ్బందులు గురించి గ్రామాల వారీగా నివేదిక తయారుచేసి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా కాకుండా పాత గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థల ద్వారా ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల జాబితా తయారు చేసి వాటి పునరుద్ధరణ అవకాశాల పై రిపోర్ట్ అందించాలని అన్నారు.వర్షాకాలం నాలుగు నెలల పాటు నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అన్నారు. గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ ఓవర్ హెడ్ నీటి ట్యాంకులను ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. డ్రైనేజీ సమీపంలో ఉన్న త్రాగునీటి లైన్ల భారీ వర్షాల సమయంలో మిక్స్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టల్స్ లకు సమృద్ధిగా త్రాగునీటి సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి సంక్షేమ హాస్టల్ వద్ద త్రాగునీటి సరఫరా పరిస్థితులను మిషన్ భగీరథ అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు నీటి సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం అమ్మవారికి బోనాలు



**కోరుట్ల జూలై 01 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా సోమవారం రోజున అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు.ఉదయం అమ్మవారికి పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించారు.డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజు భక్తులు వచ్చి తమ కోర్కెలు తీర్చాలని కోరుకున్న భక్తుల కోరికలు తీర్చిన అమ్మవారికి భక్తితో నైవేద్యంగా బోనం సమర్పించుకున్నారు.కోరుట్ల పట్టణంలో పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అందరి పట్ల అమ్మవారి దయ ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్ కోశాధికారి అడువాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎ.పి.జె. అబ్దుల్ కలాం రోడ్డు సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి

**- కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు వినతి**



**కోరుట్ల,జూలై 01ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల పట్టణంలోని హాజిపురా 2 వ వార్డు లోని ఎ.పి.జె. అబ్దుల్ కలాం సూచిక బోర్డు నాలుగు నెలల క్రితం జరిగిన స్కూల్ బస్సు ప్రమాదం కారణంగా బోర్డు చెడిపోయినాది.ఈ సూచిక బోర్డు పునరుద్ధరణ చెయ్యాలని అబ్దుల్ వాసిద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్,అబ్దుల్ ముస్బిత్ ముజ్జు హాజీపూర 2వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బోర్డు ఈ ప్రాంతంలో రహదారి సూచనలు గుర్తింపు కోసం చాలా అవసరం ఈ సూచిక బోర్డు పునరుద్ధరణ ఆలస్యం వల్ల స్థానికులకు వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ వాసిద్,అబ్దుల్ ముస్బిత్ ముజ్జు లుపాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్- 11 నిర్వహణ పై సమీక్ష

### బాల కార్మికుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

: పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 1: జూలై 1 నుండి 31వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్-11 నిర్వహణ గురించి రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ పెద్దపల్లి జిల్లా ఆపరేషన్ ముస్కాన్-11 టీమ్ పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు తో డిసిపి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ..... గతంలో నమోదైన కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మికులుగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్ పై నిఘా ఉంచాలి. గతంలో రెస్క్యూ చేసిన పిల్లల యొక్క పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలి. స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని మరల స్కూల్ లలో చేర్పించాలి అదేవిధంగా ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లల ను గుర్తించి వారిని సంబందిత హాస్పిటల్లో చేర్పించి పరిక్షలు నిర్వహించి, చికిత్స అందేలా చూడాలి. ప్రతి షాప్స్ వద్ద "నో చైల్డ్ లేబర్ ఆర్ ఎంప్లాయిడ్ ఇయర్' బోర్డ్స్ ఏర్పాటు చేపించాలి. బాల్య వివాహాల చేయడం నేరం. బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి. 18 సంవత్సరాల లోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలో పని చేసిన, పిల్లలు రోడ్లపై భిక్షాటన చేస్తున్న, మరే ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం చేయాలని అన్నారు వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన తప్పిపోయిన మరియు గుర్తించబడని పిల్లలను గుర్తించడానికి దర్పాన అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ అప్లికేషన్ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకొంటామని, ఆపరేషన్ ముస్కాన్ -11 లో భాగంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్-11 నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలనిసూచించారు. పెద్దపల్లి జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, తప్పిపోయిన, వదిలివేయబడిన, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, 112, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని డిసిపి తెలిపారు.ఈ సమావేశంలో రామగుండం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఎస్ఐ దివ్య, శైలజ, వేణు గోపాల్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ శ్రీధర్, జి. చంద్రయ్య, ఎంఈఓ రామగుండం, శ్యామ్ సుందర్ సిడబ్ల్యుసి మెంబెర్, డాక్టర్ రాజమౌళి ప్రోగ్రాం ఆఫీసర్, రవీందర్ ఏ ఎల్ ఓ మంథని, డి డబ్ల్యు ఓ వేణు, డిసిపిఓ జితేందర్, సి డబ్ల్యూ సి మెంబర్ సుమలత, ఉమాదేవి సిహెచ్చి కోఆర్డినేటర్, డబ్ల్యు సి డి శ్యామల, శారదా ఏవో డీఈవోఆఫీస్, హేమలత,ఏఎల్ఓ పెద్దపల్లి, శ్రీనాథ్ ఏ ఎల్ ఓ, ఆఫీస్ పెద్దపల్లి, ఆపరేషన్ ముస్కాన్ టీం పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాల్య మిత్రునికి సహ విద్యార్థుల అండ

చొప్పదండి జూలై 1( ప్రజా జ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న బాల్య మిత్రునికి తనతో చదువుకున్న మిత్రులు అండగానిలిచారు. చొప్పదండి పట్టణానికి చెందినకల్లెపెల్లి విజయ్ కి డ్ని ంబంధితఅనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీనికి తోడు ఆర్థిక సమస్యలు తోడయ్యాయి. ఈ విషయం తెలిసిన సహ విద్యార్థులు మిత్రులు అందరూ కలిసి 43 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. విదేశాల్లో ఉన్న మిత్రులు, ఇతర ప్రాంతాల్లో ఉంటున్న మిత్రులు అందరూ కలిసి సాయం అందించారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విజయ్ స్నేహితులు సాంబారి శ్రీనివాస్, పచ్చునూరి తిరుపతి, తాటిపల్లి శివ, గుండేటి కనకరాజు, రుద్ర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ డిపోలను పెట్టాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జులై 1: అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఓ ఆర్ ఎస్ డిపోలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్నా ప్రసన్నకుమారి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది సమావేశంలో మాట్లాడారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుచున్న వైద్య అధికారులకు సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం లోని మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం ను నిర్వహించారు.అన్ని ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య కార్య కర్త వద్ద, ఆశ వద్ద, అంగన్వాడీ కేంద్రాల వద్ద, గ్రామ పంచాయితీలలో, ఇతర కార్యాలయాలలో ఓ ఆర్ ఎస్ డిపోలను పెట్టాలి అని అన్నారు. ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద ఓ ఆర్ ఎస్, జింక్ కార్నర్స్ ను ఏర్పాటు చేయాలి అని అన్నారు. పాఠశాలల యందు ఓ ఆర్ ఎస్ ద్రావణం తయారు చేసే విధానం నేర్పించాలి అని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు మిల్డ్, మోడరేట్, సేవియర్ డీహైడ్రేషన్ ( నిర్జలీకరణ) గుర్తించుట నేర్పించాలి అని అన్నారు. 6 నెలల లోపు పిల్లలు అయినచో 6 సార్ల కంటే ఎక్కువ, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు 3 సార్ల కంటే ఎక్కువ నీళ్ల విరేచనాలు అయినచో డయేరియా అని అంగన్వాడీ టీచర్ లకు అవగాహన కల్పించాలని అన్నారు. అసాధారణ వ్యాధి లక్షణాలు ఉన్న కేసులు నమోదు అయినచో లేదా అసాధారణ సంఖ్యలో కేసులు నమోదు అయినచో జిల్లా కార్యాలయంకు తెలియ జేయాలి అని వైద్యాధికారులను ఆదేశించారు. డెంగ్యూ జ్వరం వచ్చిన వారు నీరు, ద్రావణాలు ఎక్కువ తీసుకోవాలి అని అన్నారు. పప్పాయ పండు ద్రావణం తీసుకోవాలి అని, మెత్తటి ఆహారం తీసుకోవాలి అని, ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలి అని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యాధికారులు సమయ పాలన పాటించాలి అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి లను పెంచాలి అని అన్నారు. గర్భిణీలకు అన్ని డాక్టర్ పరీక్షలు, రక్త పరీక్షలు , స్కానింగ్ , ప్రసూతి ఉచితంగా చేస్తారు, డబ్బు ఖర్చు మిగులుతుంది అని ప్రజలకు తెలియ జేయాలి అని అన్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖకు సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయలని వినతి



కరీంనగర్ రూరల్,జూలై 01,ప్రజాజ్యోతి: దుర్శేడ్ గ్రామంలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటచేయాలని మంగళవారం ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ కు మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు వినతిపత్రం అందజేశారు.ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్లో విలీనం అయిన గుంటూరుపల్లి, గోపాల్ పూర్ నల్లగుంటపల్లి, బొమ్మకల్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉదయం రాత్రి వేళలో అంతరాయం కలిగినా గంటల తరబడి మిగతా గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుండటం తో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు, దుర్శేడ్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ కోసం సుమారు 40 ఎకరాలు కోట్లాది రూపాయల విలువైన హైవే రోడ్డు పక్కన భూములను రైతులు అందించారని, ఇందులో 220 కేవి, 132/11 కేవి సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు,దుర్శేడ్ లో ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ నుండి మిగతా జిల్లాలకు విద్యుత్ సరఫరా అవుతున్నది, కానీ మా గ్రామానికి వేరు చోట నుండి విద్యుత్ సరఫరా చేస్తున్నారని తెలిపారు. బొమ్మకల్ గ్రామం నుంచి దుర్శేడ్ వచ్చే విద్యుత్ సరఫరా గుంటూరుపల్లి స్టేజీ వద్ద రైల్వే ట్రాక్ లోపలి నుంచి విద్యుత్ కేబుల్ ఏర్పాటు చేయడంతో ఇక్కడ ఏ చిన్న అంతరాయం కలిగినా రైల్వే అధికారుల అనుమతి తీసుకొని వచ్చే వరకు దుర్శేడ్, గోపాల్ పూర్, నల్లగుంటపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వివరించారు. అలాగే రైతుల వ్యవసాయ పొలాలకు మొగ్దుంపూర్ సబ్ స్టేషన్ నుంచి వచ్చే విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుండంతో రాత్రి వేళలో రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దుర్శేడ్ లో ఉన్న 220కేవి సబ్ స్టేషన్ నుంచి దుర్శేడ్, గోపాల్ పూర్, నల్లగుంటపల్లి గ్రామాలకు దుర్శేడ్ లోని 220 కేవి సబ్ స్టేషన్ పక్కన ఖాళీ స్థలంలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేసినచో విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం దుర్శేడ్, గోపాల్ పూర్ గ్రామాలు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం అయినందున విద్యుత్ సరఫరాలో మరిన్ని ఇబ్బందులు రానున్నాయని తెలిపారు.

## టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలి

...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై-01:- పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ రీజనల్ సెంటర్ ను నిరుద్యోగ యువతీ యువకులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హం ఖఅ ఖఅశీఓ్రీఁవస్రవ%) ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని, యువత భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఈ అవకాశాన్ని వాడుకోవాలని, టాస్క్ ద్వారా వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ప్లేస్మెంట్ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు.ఈ రోజు టాలీ విత్ జీఎస్టీ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు టాస్క్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిందని , కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన యువతకు కలెక్టర్ శు భాకాంక్షలు తెలిపారు. టాస్క్ ద్వారా అందించే కోర్సులు విద్యార్థులకి ఉద్యోగ అవకాశాలు పొందడంలో మేలైన మద్దతుగా నిలుస్తుందని అన్నారు.నిరుద్యోగ యువతీ యువకులు టాస్క్ అందించే శిక్షణా కార్యక్రమాలలో పాల్గొని, మీ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అడ్రియాల ప్రాజెక్ట్‌లో ఉత్పత్తి మందగమనం

**- జూన్ నెల ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు**



**రామగిరి, జూలై 01 (ప్రజాజ్యోతి) :**సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ జూన్ నెలలో బొగ్గు ఉత్పత్తి పరంగా గణనీయమైన తగ్గుదలతోనే నిలిచింది. ఈ మేరకు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూన్ నెలలో 0.95 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను కేవలం 0.12 లక్షల టన్నుల ఉత్పత్తి (13 శాతం మాత్రమే) జరిగిందని తెలిపారు. అలాగే 0.10 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు వివరించారు. ఉత్పత్తి స్థాయి తక్కువగానే ఉన్నప్పటికీ, అందులోనూ పనిచేసిన ఉద్యోగుల కృషిని అభినందించారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఉద్యోగులు, సూపర్వైజర్లు, సీనియర్ సిబ్బంది సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు.

## వీధి వ్యాపారులకు రుణాల ఆశలు

**సిరిసిల్ల :** వీధి వ్యాపారులను పొదుపు వైపు మళ్లించి వ్యాపార అభివృద్ధికి రుణాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. స్వశక్తి మహిళా సంఘాల తరహాలోనే ప్రభుత్వం కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్ (సీఐజీ)లను ఏర్పాటు చేయాలని మెప్మాకు ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే మెప్మా ద్వారా జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో సీఐజీ గ్రూపుల ఏర్పాటుకు వీధి వ్యాపారులను గుర్తిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 10 వేలకు పైగా వీధి వ్యాపారులు ఉన్నారు. తోపుడు బండ్లపై పండ్లు, మిర్చి, బజ్జీల వంటి విక్రయాలు, ప్రధాన కూడళ్లలో బట్టలు, ప్లాస్టిక్ వస్తువులు అమ్ముకోవడం, మరికొందరు పట్టణాల నుంచి గ్రామాలకు వస్తువులు తీసుకువెళ్లి అమ్ముకుంటూ ఉపాధి పొందుతున్నారు.

**బ్యాంక్ లింకేజీతో రుణాలు..**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గతంలో పీఎం స్వనిధి పథకంలో వీధి వ్యాపారులకు రుణాలు అందించారు. గత సంవత్సరం డిసెంబర్‌లో స్వనిధిలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా రుణాలు ఇవ్వడాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఇదేక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సీఐజీల ద్వారా వీధి వ్యాపారులకు రుణాలు అందించడానికి ఆదేశాలు ఇవ్వడంతో వ్యాపారులకు ఊరటగా మారనుంది. వీధి వ్యాపారుల్లో 5 మంది నుంచి 10 మంది వరకు కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందించాలని నిర్ణయించారు. ఆరు నెలల పాటు సీఐజీల ద్వారా వీధి వ్యాపారులు పొదుపు చేసుకుంటే మొదటి విడతగా రూ 75 వేల వరకు రుణం అందిస్తారు. తర్వాత దాన్ని రెట్టింపు చేస్తారు. వీధి వ్యాపారంలో స్ట్రీట్ వెండర్ గుర్తింపు కార్డు ఉన్న వారిలో ఆడ, మగ తేడా లేకుండా కలిపి గ్రూపుగా ఏర్పాటు చేస్తారు. మహిళలకు మాత్రం ఇతర పొదుపు సంఘాల్లో సభ్యురాలుగా ఉంటే సీఐజీలో తీసుకోరు. వీధి వ్యాపారులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే సీఐజీ ఏర్పాటుకు జిల్లా మెప్మా వీధి వ్యాపారులు గుర్తింపును వేగంతం చేసింది.

**నిలిచిన స్వనిధి రుణాలు..**

వీధి వ్యాపారులకు చేయూతనిచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి స్వనిధి(ఆత్మ నిర్భర్ నిధి) రుణాల ప్రక్రియ 2020 సంవత్సరంలో కరోనా లాక్‌డౌన్‌లో తీసుకవచ్చింది. ఈ పథకం ద్వారా వీధి వ్యాపారులకు రుణాలు అందించి చిరు వ్యాపారాన్ని కొనసాగించుకునే దిశగా మూడు విడతలుగా అందించే స్వనిధి రుణాలు డిసెంబరుతో నిలిపివేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరు వ్యాపారులు మాత్రం రుణాలు అందక నిరాశ చెందుతున్నారు. వీధి వ్యాపారులకు మొదటి విడతగా రూ 10 వేలు, అది చెల్లించిన తరువాత రెండో విడతగా రూ 20 వేలు, మూడవ విడతగా రూ 50 వేల రుణాలు ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో చాలామంది వీధి వ్యాపారులు మొదటి విడతలో ఎంతో ఉత్సాహంగా తీసుకున్న రూ 10 వేల రుణాన్ని చెల్లించి రూ.20 వేల రుణాన్ని తీసుకున్నారు. మూడో విడతలో మాత్రం ముందుకు రాలేదు. జిల్లాలో వీధి వ్యాపారులకు రుణాలు అందించడానికి 8,418 మంది లక్ష్యంగా పెట్టుకున్నారు. స్వనిధి ద్వారా జిల్లాలో 26.40 కోట్ల రుణాల పంపిణీ జరిగింది. దరఖాస్తులు 8507 మంది మొదటి విడతలోనే చేసుకున్నారు. సిరిసిల్ల, వేములవాడ రెండు మున్సిపాలిటీల్లో మొదటి విడతలో రూ. 10 వేల చొప్పున 7933 మంది రూ 7.93 కోట్లు అందించారు. వీరు ఏడాదిలోగా రూ. 10 వేలు చెల్లించి తిరిగి రెండో విడతలో 6180 మంది రూ.20 వేల చొప్పున రూ 12.36 కోట్లు రుణం పొందారు.

# బాల కార్మికులపై ముస్కాన్ ఫోకస్

**- బాల కార్మికుల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు : డీసీపీ కరుణాకర్**

**రామగిరి, జూలై 01 (ప్రజాజ్యోతి) :**

జూలై 1 నుండి 31వ తేదీ వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్-11 నిర్వహణపై డీసీపీ కరుణాకర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, గతంలో నమోదైన కేసుల ఆధారంగా బాల కార్మికులుగా పనిచేస్తున్న ప్రాంతాలు గుర్తించి నిఘా పెట్టాలని చెప్పారు. స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలి, అలాగే ఆరోగ్య సమస్యలున్న పిల్లలను ఆసుపత్రులకు పంపించి వైద్యం అందించాలన్నారు. "నో చైల్డ్ లేబర్ ఆర్ ఎంప్లాయిడ్ హియర్" అనే బోర్డులను ప్రతి షాప్ వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తూ, బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అవసరమైతే స్టేట్ హోమ్ కు పంపించాలని తెలిపారు. తప్పిపోయిన పిల్లల గుర్తింపుకు దర్పన్ ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ నీ వినియోగిస్తున్నామని చెప్పారు. బాలలతో బలవంతంగా పని చేయించిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి డివిజన్ పరిధిలో ప్రత్యేకంగా ఒక ఎస్ఐ, నలుగురు పోలీసులను నియమించామని, వివిధ శాఖలతో కలిసి దాడులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా బాలకార్మికులను చూసినట్లయితే 1098, 100 లేదా 112 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఎస్ఐలు దివ్య, శైలజ, వేణు గోపాల్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ శ్రీధర్, డాక్టర్ రాజమౌళి, డిడబ్ల్యుఓ వేణు, డిసిపిఓ జితేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చి... స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి జూలై 01:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుండి ఇప్పటి వరకు ఆరు గ్యారంటీలను సక్రమంగా అమలు చేయలేక పోయిందని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చి. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని గణపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద ప్రతినెల తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు రూ. 2500 ఇస్తామని, అలాగే రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల యువతి,యువకులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందిస్తామని గొప్పగా చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఈ పథకం జూన్ 2న ఐదు లక్షల మంది యువతి,యువకులకు రాజీవ్ వికాస యోజన పథకం ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాన్ని అందజేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే ఈ పథకానికి రూ. 9,000 కోట్లు కేటాయించగా ప్రభుత్వం నుండి రూపాయలు 6,250 కోట్ల సబ్సిడీ ప్రకటించారని ఎద్దేవా చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు చేయడానికి రాష్ట్ర బ్యాంకర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ పథకానికి బ్యాంకర్లు సహకరించాలని తెలిపారని, జూన్ 2న ఈ పథకం కింద ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించి ఇవ్వలేకపోయారని తెలిపారు. అలాగే ఈ పథకం సద్వినియోగం కావాలంటే బ్యాంకర్లు అధికారులు నియమించాలని ఉప ముఖ్యమంత్రి విక్రమార్కను కోరారని తెలిపారు. ఈ పథకం వివరాలు నాలుగు లక్షల రూపాయల వరకు లోన్ పొందే అవకాశం ఉన్నదని, ఈ లోన్ పథకంలో 70% సబ్సిడీ పోగా మిగిలిన 30% డబ్బులు బ్యాంకులకు కట్టవలసి వస్తుందని అన్నారు. ఈ పథకం వివరాల ప్రకారం లబ్ధిదారుడు రూ. 50,000 తీసుకున్నచో ఎలాంటి డబ్బులు కట్టవలసిన అవసరం లేదని, 1,00,000 రూపాయలు తీసుకుంటే పదివేల రూపాయలు కట్టవలెను, నాలుగు లక్షల రూపాయలు తీసుకుంటే లక్ష ఇరవై వేల రూపాయలు బ్యాంకర్లకు కట్టాలని, ఈ పథకం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని వివరాలు తెలియపరచి జూన్ 2 న అమలు చేయకపోవడం చాలా దురదృష్టమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమైందని, ప్రభుత్వం ఉపాధి అవకాశాలు యువతకు కల్పిస్తుంది అనుకుంటే అవి నీటి మూటలే అయ్యాయని ఆరోపించారు. అలాగే చేయూత పథకం ద్వారా వయోవృద్ధులకు నెలకు 4000 రూపాయలు ఇస్తామని, అలాగే పది లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కల్పిస్తామని ప్రభుత్వం ఇంత వరకు ఆ పథకం యొక్క ఊసే లేకుండా చేసిందని ఆయన విమర్శించారు. ఇకపోతే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణం కింద సొంత ఖాళీ స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలను ప్రకటించిందని, కానీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఎల్-1, ఎల్-2, ఎల్-3 గా వివిధ కేటగిరీలుగా విభజించింది కానీ సొంత జాగా ఉన్నవారికి ప్రభుత్వం నిర్ణయించిన కొలతలు 400 నుండి 600 లోపు చదరపు అడుగులు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు డబ్బులు వస్తాయని తెలపడంతో దాదాపు స్థలం ఉన్న కొంత మందికి 390 చదరపు అడుగుల కొలతలు ఉన్నవారికి ఈ ప్రయోజనం పొందలేకపోతున్నారని అన్నారు. అలాగే గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఒక గదికి గాను లబ్ధిదారునికి నేరుగా 70 వేల రూపాయలు, మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి 14 వేల రూపాయలు నేరుగా లబ్ధిదారునికి ఇచ్చారని, కాబట్టి ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి సొంత జాగా కలిగిన వారికి నేరుగా లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, వారికున్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటారని లబ్ధిదారులు కోరుచున్నారు. హుజురాబాద్ పట్టణంలోని సిర్సపల్లి రోడ్డుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూములను నిరుపేదలై, సొంత ఖాళీ స్థలం లేని వారికి, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని కోరారు.